క్లుప్తంగా

29న కంటివైద్య శిబిరం

నాగర్‌కర్నూల్ క్రైం: జనరల్ ఆస్పత్రిలో ఈ నెల 29న కంటివైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆప్తాలమిక్ ఆఫీసర్ బీరం శివారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. శిబిరంలో కంటిపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటిఆపరేషన్లు చేస్తామని చెప్పారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్‌కార్డుతో పాటు కోవిడ్ పరీక్ష చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9440454284 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఉప్పునుంతల: మండలంలోని తాడూరులో అనారోగ్యంతో మృతిచెందిన అంజయ్య కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించారు. తన వంతు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరెడ్డి, నాయకులు మల్లేష్, వెంకట్‌రెడ్డి, భరత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నీటి ట్యాంకుల పరిశీలన

బిజినేపల్లి: మండలంలోని పాలెంలో నీటి ట్యాంకులను డీపీఓ కృష్ణయ్య శనివారం ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్దకు చేరుకుని గ్రామానికి చెందిన పలు రికార్డులను పరిశీలించారు. వేసవి సందర్భంగా గ్రామంలో నీటి వృథాను అరికట్టాలని, ప్రతి ఇంటిని తాగునీరును అందించాలని సూచించారు. లావణ్య, రామకృష్ణ, దశరథం, వెంకటయ్య, అర్జున్ మల్లయ్య పాల్గొన్నారు.

పార్కు ఏర్పాటు చేయాలని వినతి

అచ్చంపేట: పట్టణంలోని 9వ వార్డులోని శ్రీనగర్ కాలనీ లేవుట్‌లో ఇచ్చిన 10శాతం స్థలంలో గతంలో పార్కు కోసం టెండర్లు పిలిచారని, ఇప్పుడు ఆ స్థలాన్ని ఓ కుల సంఘానికి ఇచ్చేందుకు సిద్ధం కావడం సరికాదని, అక్కడ పార్కు ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బాల్‌రాంనాయక్‌కు కాలనీవాసులు వినతి అందజేశారు.

పునరావాసం కల్పించాలని..

అచ్చంపేట రూరల్: మండలంలోని మార్లపాడుతండా గ్రామ ప్రజలు డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టులో భాగంగా భూములు ముంపునకు గురయ్యామని, పునరావాసం కల్పించాలని ప్రజలు కోరారు. శనివారం సర్పంచ్ భాస్కర్‌కు వినతి అందజేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

తెలకపల్లి: మండల పరిధిలోని గౌరెడ్డిపల్లికి చెందిన యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. శనివారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో 40 మంది యువకులు వివిధ పార్టీలకు రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులతోనే బీఆర్‌ఎస్‌లో చేరామని భరణి, ఆంజనేయులు, చెగువేరా, రవి, రాజు పలువురు అన్నారు. సర్పంచ్ వెంకట్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదుల నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాల నిర్వహణపై సమీక్ష

మన్ననూర్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ, మండల కమిటీ ఏర్పాటు కోసం అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు జక్క బాలకిష్టయ్య ఆధ్యక్షతన శనివారం మండల కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల నిర్వహణ తీరుపై మండల శాఖ, ఆయా గ్రామ సంఘాల బాధ్యుల సూచనలు, సలహాలను తీసుకున్నారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

విద్యార్థులకు చేయూత

లింగాల: మండల పరిధిలోని అంబట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ పోటీలో రన్నర్‌గా నిలిచిన ఏపీఎల్ కింగ్స్ జట్టు తమకు వచ్చిన నగదు బహుమతిని విద్యార్థులకు అందజేశారు. అచాలీ, ఆవుల సాయి, సాయికుమార్‌రెడ్డి, రమేష్, శివ, శివశంకర్ పాల్గొన్నారు.

సమన్వయంతో ముందుకు సాగాలి

కందనూలు: జర్నలిస్టులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని టీయూడబ్ల్యూ జే-హెచ్ 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని హిమాలయ కన్వెన్షన్‌లో విలేకరులతో మాట్లాడారు. జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్-హెచ్ 143 పూర్తిస్థాయి కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడారు. యూనియన్ నాయకుడు అల్లం నారాయణ సారధ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. యూనియన్ కట్టుబాట్లకు లోబడి రాష్ట్ర నాయకత్వం చూపించే మార్గంలో ముందుకు సాగుతూ... జర్నలిస్టులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మన యూనియన్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్, కొల్లాపూర్‌లో ఇళ్ల స్థలాల కేటాయింపు అంశం కొలిక్కి వచ్చిందని అన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

కల్వకుర్తి రూరల్: మండలంలోని యంగంపల్లిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రమేశ్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెంచుతామన్నారు.

గ్రామపంచాయతీలకు అవార్డులు



తాడూరు మండల పరిషత్‌లో సన్మానం పొందిన సర్పంచ్‌లు

కల్వకుర్తి రూరల్: మండలంలోని 24 గ్రామపంచాయతీలకు అవార్డులు లభించాయి. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మనోహరా చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అవార్డు వచ్చిన గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులను శాలువాలతో సత్కరించి, మెమొంటోనూ బహూకరించారు. వైస్ ఎంపీపీ గోవర్ధన్, ఎంపీడీఓ ఆంజనేయులు, డీఎల్‌పీఓ పండరీనాథ్, జంగయ్య, దేవేందర్, విజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

బాధ్యతతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు

తాడూరు: బాధ్యతతో పనిచేసే ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరైనా సరే వారికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని జెడ్పీ సీఈఓ ఉష అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామాల వారీగా అభివృద్ధి పనులు, సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. 24 గ్రామపంచాయతీలకు గాను 16 గ్రామ పంచాయతీలు వివిధ దశల్లో ప్రథమ, ద్వితీయ పురస్కారాలకు ఎంపికయ్యాయన్నారు. సమావేశంలో ఎంపీడీఓ గంగామోహన్, వైస్ ఎంపీపీ శివలీల, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, వెంకటరమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డులను ఆయా గ్రామాల సర్పంచ్‌లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 9 పంచాయతీలకు ఈ బహుమతులను అందజేశారు.

సర్పంచ్‌లకు సన్మానం

తాడూరు: నిరంతరం అభివృద్ధిలో పాలుపంచుకుని అభివృద్ధి కోసం పనిచేసే సర్పంచ్‌లను మండల స్థాయి దీన్ దయాల్ ఉపాధ్యాయ కార్యక్రమంలో భాగంగా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం వైస్ ఎంపీపీ శివలీల అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని 24 గ్రామపంచాయతీలకు సంబంధించిన సర్పంచ్‌లను సన్మానించారు.

సమన్వయంతోనే నిరంతర అభివృద్ధి

బల్మూర్: ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే గ్రామాల్లో నిరంతర అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమని ఎంపీపీ వేనేపల్లి అరుణ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నిరంతర అభివృద్ధి పంచాయతీల పురస్కార అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు పురస్కారాలు అందించి శాలువాలతో సత్కరించి అభినందించారు.

లింగాల: మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలకు గాను 11 గ్రామ పంచాయతీలకు దీనదయాళ్ ఉపాధ్యాయ్ జాతీయ పంచాయతీ పురస్కార అవార్డులను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లింగమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అందజేశారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వారికి ఎంపీడీఓ రామ్మోహన్ సమక్షంలో శనివారం నేషనల్ పంచాయతీ అవార్డులు ప్రదానం చేశారు. ఏపీఎం వెంకటయ్య, సర్పంచ్‌లు శ్రీరాం, చత్రునాయక్, పెద్దిరాజు, పద్మ, కాశమ్మ పాల్గొన్నారు.

ఉప్పునుంతల: ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి పథకాల అమలులో ప్రగతి సాధించిన మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రోత్సాహక సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

కొల్లాపూర్: పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీడీఓ. శ్రీనివాసులు, ఎంపీఓ మనోహర్‌లు సూచించారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ పురస్కార అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు దశరథం నాయక్, నిరంజన్ యాదవ్, భారతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎంపీపీ కొమ్ముమధు, గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావు అన్నారు. శనివారం మండల కాంప్లెక్స్ మీటింగ్ హాల్‌లో అన్ని గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎంపీటీసీలను సన్మానించారు. ఆయా గ్రామాల్లో ఎన్నికైన ఉత్తమ సర్పంచ్‌లకు, గ్రామాల అభివృద్ధి కోసం పని చేసిన పంచాయతీ కార్యదర్శులకు అవార్డులు అందజేసి, సత్కరించారు. ఎంపీపీ కొమ్ము మధుతో పాటు హనుమంతురావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జూనియర్ లెక్చరర్ లక్ష్మికి డాక్టరేట్



పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న లక్ష్మి

కందనూలు: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న కోర్పొ లక్ష్మి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. జోగిని వ్యవస్థపై ప్రొఫెసర్ డాక్టర్ కె.రామకృష్ణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పొందారు. దళిత నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆమె, చిన్నప్పుడు సొంతూళ్లో చూసిన జోగినిల జీవితం ఆమెను చలింపజేసిందని, దీంతో తన పరిశోధన అంశంగా ఇప్పటి వరకు ఎవరూ ఎంచుకోని 'జోగిని' ఎంచుకుని.. ది జోగిని సిస్టం ఇన్ తెలంగాణ ఏ సోషియో, ఎకనామిక్ అండ్ కల్చరల్ స్టడీ(1956-2010) పేరిట పీహెచ్‌డీ పూర్తి చేసినట్లు చెప్పారు. పీహెచ్‌డీకి సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.రామకృష్ణ, ప్రొఫెసర్లు అంజయ్య, ఇందిర, అర్జున్ రావు, జరీనా పర్వీన్ తదితరులు పట్టాను అందజేశారు.

మహిళలు చట్టాలను వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న తిమ్మాజిపేట పోలీసులు

బిజినేపల్లి: బాల్యవివాహాలు, మహిళల రక్షణ వంటి చట్టాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే వారు సమాజంలో స్వేచ్ఛగా జీవించగలుగుతారని తిమ్మాజీపేట పోలీస్ అధికారులు అన్నారు. శనివారం తిమ్మాజీపేట మండలంలోని గొరిటలో కమ్యూనిటీ పోలీస్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, గృహహింస, బాలికలపై ర్యాగింగ్ వంటి సమస్యలను ఎదుర్కోవడానికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఖాదర్ మోయినుద్దీన్, వెంకటయ్య, బాలస్వామి, శరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సేవతోనే గ్రామాల అభివృద్ధి



పాఠశాల ఆవరణ శుభ్రం చేస్తున్న విద్యార్థులు

తెలకపల్లి: ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని వ్యవసాయ కళాశాల పాలెం విద్యార్థినులు అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ సేవా పథకంలో భాగంగా శనివారం రెండో రోజు మండలంలోని పెద్దూరులో జాతీయ సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో వీధులను శుభ్రం చేశారు. స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పించారు. స్వచ్ఛభారత్ నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో విద్యా స్వచ్ఛ భారత్‌పై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సర్పంచ్ శైలజ, ఎంపీటీసీ సభ్యులు లింగమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, సత్యనారాయణ, సుమలత పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



డోజర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కౌన్సిలర్లు

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. శనివారం మున్సిపల్ చైర్మన్ సత్యం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొని మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా నడుంబిగించి ముందుకు సాగాలన్నారు. సమావేశంలో ఎజెండాలోని 26 అంశాలను చదివి వినిపించగా వాటన్నింటికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలియజేశారు. డిసెంబర్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలను చేసిన వాటి పత్రులను చూయించాలని అధికార పార్టీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు కింద బైఠాయించి నిరసన తెలిపినా పట్టించుకోలేదని వారంతా వాపోయారు. అనంతరం మున్సిపాలిటీకి నూతనంగా మంజూరైన డోజర్ ట్రాక్టర్‌ను రాష్ట్ర షీప్ అండ్ గోట్ కమిషన్ చైర్మన్ బాలరాజు యాదవ్‌తో పాటుగా కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు. సమావేశంలో వైస్ చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు, కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన

కొల్లాపూర్: రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేయడాన్ని నిరసిస్తూ శనివారం కొల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసనలు చేపట్టారు. కాంగ్రెస్ నాయకుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులు ర్యాలీగా రోడ్డుపైకి వచ్చారు. నోటికి నల్లగుడ్డలు కట్టుకుని నిరసన తెలిపారు. ఎన్టీఆర్ చౌరస్తాలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రంగినేని జగదీశ్వరుడు, రాము యాదవ్, పరశురామ్‌నాయుడు తదితరులున్నారు.



వంగూరులో..

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో బీజేపీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్, షాకీర్, శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. ప్రధాని దిష్టిబొమ్మ దహనం చేశారు. మోతిలాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, జోగయ్య ఉన్నారు.

లింగాల: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు రాథోడ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఎంపీపీ లింగమ్మ, వైస్ ఎంపీపీ నారాయణగౌడ్ పాల్గొన్నారు.



కొల్లాపూర్ నిరసన తెలుపుతున్న నాయకులు

వంగూరు: కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీపై అనర్హతవేటు వేస్తూ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు నిరసనగా శనివారం వంగూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేశారు.

గుడిసె దగ్ధం

బల్మూర్: మండల కేంద్ర బల్మూర్‌లో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో గుడిసె దగ్ధమైంది. గ్రామానికి చెందిన లక్ష్మపతి గ్రామ సమీపంలోని మొల్ల చెరువు సమీపంలో ఆరేళ్ల నుంచి గుడిసె ఏర్పాటు చేసుకుని కుటుంబంతో సహ జీవిస్తున్నాడు. శనివారం గుడిసెకు విద్యుత్ బల్బు వైర్లకు మంటలు చెలరేగి నిప్పంటుకుని గుడిసె దగ్ధమైందని బాధితుడు వాపోయ్యాడు. ప్రమాదంలో తిండి గింజలతో పాటు దుస్తులు, కొంత నగదు కాలిబుడిదైనట్లు విలపించాడు.

వైఎస్సార్ ఆశయాలను కొనసాగిద్దాం

కల్వకుర్తిరూరల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ చీమర్ల అర్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్లలో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల నుంచి పలువురు వైఎస్‌ఆర్‌సీపీలో చేరారు.

బైక్ ర్యాలీ ప్రారంభం

పెంట్లవెల్లి: మండలంలోని జటప్రోల్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న నిర్వహించే మహా సంఘర్షణ ర్యాలీని జయప్రదం చేయాలని శనివారం చేపట్టిన బైక్ ర్యాలీని సీపీఎం నాయకులు ఈశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కరోనా కష్ట కాలంలో పేద, బలహీన వర్గాల ప్రజలకు ఉపాధి కల్పించాల్సింది పోయి, ఉన్న ఉద్యోగులను తొలగించడం దుర్మార్గమన్నారు. కురుమయ్య, హనుమంతు, ఎల్లగౌడ్, గోపాల్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 28న కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే జన చైతన్య ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ.. పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాపరుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

కల్వకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలకాపరుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం కల్వకుర్తిలో నియోజకవర్గ స్థాయి గొర్రె కాపరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ త్వరలో చేపడుతుందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి డీడీలు చెల్లించిన వారందరికి గొర్రెల పంపిణీ చేపడుతామన్నారు. గొర్రె కాపరుల సహకార సంఘం చైర్మన్ బాలరాజు యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, అంజలప్ప, రమేష్ పాల్గొన్నారు.

పేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



చెక్కులను పంపిణీ చేస్తున్న నాయకులు

వంగూరు: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో కేంద్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ అన్నారు. శనివారం వంగూరు మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల ఇళ్లలో ఆడపిల్లల పెళ్లిల్లు చేయడం భారంగా ఉన్న ఈ రోజుల్లో, వారికి చేదోడుగా ఉండేందుకు సీఎం కేసీఆర్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అంతకు ముందు మండల పరిధిలోని రంగాపూర్‌లో రూ.85 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఎంపీపీ భీమమ్మలాలూ యాదవ్, సంధ్యానర్సింహరెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గణేష్‌రావు, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్యశిబిరం ప్రారంభం..

యెన్నమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శనివారం వంగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ ప్రారంభించారు. ఆస్పత్రి చైర్మన్ హరికాంత్‌రెడ్డి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాధారణను చూసి ఓర్వలేకే దుశ్చర్య'



తాడూరులో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

తాడూరు: నిరంతరం అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ అధికారమే శాశ్వతమన్న ధోరణిలో పనిచేస్తున్న ప్రభుత్వాలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం మండలంలోని చర్లఇటిక్యాలలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వాల్‌పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. బీజేపీ విష్రయోగాన్ని ప్రదర్శిస్తూ.. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీకి దేశంలో నలుమూల నుంచి పెరిగిన ప్రజాధారణను చూసి ఓర్వలేక దుశ్చర్యలకు పాల్పడి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిందని విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. తాను ఎలాంటి లాభాపేక్ష లేకుండా 30 ఏళ్లు ప్రజా సేవ చేశానన్నారు. పెట్రోల్, డీజిల్, సిలిండర్ ధరలు నిత్యావసర సరుకుల ధరలు తగ్గాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. మాజీ జెడ్పీటీసీ బాలగౌడ్, జిల్లా నాయకుడు నాగం శశిధర్‌రెడ్డి, నారాయణగౌడ్, ఐతోల్ లక్ష్మయ్య, రాంచంద్రారెడ్డి, రామకృష్ణ, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని గద్దె దించాలి

బల్మూర్: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీల వైఖరిని అవలంబిస్తూ.. ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ ఆరోపించారు. శనివారం మండలంలోని బాణాలలో హాత్‌సే హాత్ జోడో అభియాన్(గడప గడపకు కాంగ్రెస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకట్‌రెడ్డి, శ్రీపతిరావు, సుధాకర్‌గౌడ్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో రక్తహీనత దూరం



వెల్దండ కస్తూర్బా గాంధీ పాఠశాలలో ..



తెలకపల్లిలో బహుమతి అందజేస్తున్న పద్మ

కల్వకుర్తి టౌన్: పాఠశాలల్లో చదువుతున్న కిశోర బాలికల్లో రక్తహీనతను తగ్గించేందుకు చిరుధాన్యాలు చాలా ఉపయోగపడుతాయని కల్వకుర్తి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. శనివారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు రక్తహీనత సమస్యను ఎలా అధిగమించాలనే విషయమై అంగన్‌వాడీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. నిర్మల పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్లు జ్యోతి, జహంగీర్‌బీ, లలిత, అన్వరి, ప్రసన్న తదితరులు ఉన్నారు.

మన్ననూర్: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని సూపర్‌వైజర సువర్ణ సూచించారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా బాలికల ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో చిరు ధాన్యాల పోషక విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉపన్యాస, వ్యాసరచన పోటీలు

లింగాల: పోషక అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అరవింద్, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

తెలకపల్లి: పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పోషణ అభియాన్ అనే అంశంపై అవగాహన కల్పించారు. మార్చి 29 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రోజూ తీసుకునే భోజనంలో చిరుధాన్యాలు తీసుకోవాలని, అందులో ప్రధానంగా కొర్రలు, వంద్రు కొర్రలు, ఊదలు, రాగులు, జొన్నలు, వరిగలు లాంటివి రోజువారి ఆహారంలో తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ప్రధానోపాధ్యాయుడు బాలస్వామి, ఏఎన్‌ఎంలు అలివేల, పుష్పలత, చంద్రకళ, అక్బరీ, రాధ తదితరులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

కోడేరు: మండలంలోని తుర్కదిన్నె ప్రాథమిక పాఠశాలలో శ్రీసత్యసాయి సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు అంబలి కేంద్రం ఏర్పాటు చేసినట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. ఊశన్న, హెచ్‌ఎం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రాగిజావ పౌడర్ పంపిణీ

పెంట్లవెల్లి: మండలంలోని పెంట్లవెల్లి, జటప్రోల్, జల్‌బావి తండా, మాదవస్వామినగర్ తదర పాఠశాలలకు శ్రీ సద్గురుసాయి ట్రస్ట్ సహకారంతో ట్రస్ట్ సభ్యుడు అర్జున్‌గౌడ్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు రాగిజావ అందజేశారు.

తాడూరు: సిర్సవాడ ఉన్నత పాఠశాలలో శనివారం రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని జీహెచ్‌ఎం తిరుపతయ్య శనివారం ప్రారంభించారు.

ఆర్థిక సాయం అందజేత

పెద్దకొత్తపల్లి: వెన్నచర్లకి చెందిన బొల్లె చందు అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులకు శనివారం ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. రవికుమార్, మోహన్, నాగరాజు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు..

కోడేరు: మండలంలోని నర్సాయిపల్లికి చెందిన గొల్ల నాగమ్మకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సర్పంచ్ సత్యనారాయణయాదవ్ రూ.32 వేల చెక్కును బాధితురాలికి అందజేశారు. ఈశ్వర్, వసంత పాల్గొన్నారు.

కొల్లాపూర్: మాతా, శిశు సంరక్షణ కేంద్రంలో కాన్పులు అయిన బాలింతలకు విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ వృద్ధాశ్రమం సభ్యులు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. చిట్టిబాబు, శివశంకర్ పాల్గొన్నారు.

సబ్సిడీ మినుముల పంపిణీ

నాగర్‌కర్నూల్ రూరల్: మండలంలోని వివిధ గ్రామాల రైతులకు శనివారం ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన మినుములను ఆయా గ్రామాల ఏఈఓలు పంపిణీ చేశారు.

పెద్దకొత్తపల్లి : మరికల్‌లో ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్ సబ్సిడీ మినుములు అందజేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ నుంచి వేసవి సాగుకు అవసరమైనటువంటి బీఎన్‌బీ-8 అనే విత్తన రకాన్ని రైతులకు ప్రోత్సాహకంగా పంపిణీ చేసినట్లు చెప్పారు.